క్లుప్తంగా

పరామర్శ

చిల్పూరు: మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన మేడ అయిలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు శుక్రవారం కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు దేవి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో మామిడాల యాదవ రెడ్డి, మంతెన లవన్, అనిత, రవి, పవన్, ప్రసాద్, ప్రసాద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఫోన్ అప్పగించిన పోలీసులు

బచ్చన్నపేట : మండలంలోని అలీంపూర్‌కు చెందిన ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ శుక్రవారం చేర్యాలకు బైక్‌పై వెళ్తుండగా అతని మొబైల్ ఫోన్ ఎక్కడో పడిపోయింది. ఈ విషయంపై మసూద్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై కంకల సతీష్ టెక్నాలజీని ఉపయోగించి ఫోన్ ఎక్కడుందో కనుక్కొని మసూద్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సైకి ఎంపీటీసీ కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించాడు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠకు తేదీల ఖరారు

చిల్పూరు: మండలంలోని నష్కల్‌లో బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలకు కమిటీ సభ్యులు శుక్రవారం తేదీలను ఖరారు చేశారు. ఉదయం రామాలయం ప్రాంగణంలో సర్పంచ్ కర్ణకంటి స్వప్నవెంకటేష్, ఎంపీటీసీ పాశం శిరీషసురేష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, కులసంఘాల బాధ్యులు పాల్గొని ఖరారు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 12,13,14 తేదీల్లో ప్రతిష్ఠించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. దసరా, దీపావళి, సంక్రాంతి పండగలతో పాటు ఎన్నికలు ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

అశోక్‌కు డాక్టరేట్



చిల్పూరు: మండలంలోని మల్కాపూర్‌కు చెందిన ఎలిశాల అశోక్ డాక్టరేట్ పట్టా పొందాడు. అశోక్ ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర ప్రొఫెసర్ సక్రం పర్యవేక్షణలో డిజైన్, మాలిక్యులర్ మోడలింగ్, సింథసిస్ ఆఫ్ సమ్ న్యూ 1,8 నాఫ్తా రిడినైల్ మెటీరోసైక్లిక్స్ అండ్ దేర్ బయాలాజికల్ ఎవల్యూషన్ అనే అంశంపై పరిశోధన చేశారు. దీంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్‌ని ప్రకటించింది. త్వరలో గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

దేవరుప్పుల : మండలంలోని ధర్మాపురం పరిధిలోని పడమటి తండా, లకవత్ తండా, బోడదేశ్య తండా, జాటోత్ దేవ్యల తండాల్లో హనుమండ్ల ఝాన్సీరెడ్డి నాయకత్వాన ఇంటింటికి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలపై యువజన నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో యూత్ మండల ప్రతినిధులు ఉప్పుల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఓట్ల పండుగ రాగానే ప్రజల్ని మభ్య పెట్టే ప్రాంతీయ, మతతత్వ పార్టీల మోసానికి మరోసారి దగాపడొద్దని కోరారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



రఘునాథపల్లి: మండలంలోని కోమళ్ల పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ మధుకర్‌యాదవ్ శుక్రవారం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే న్యూట్రిషన్ కిట్లతో మెరుగైన ఆరోగ్యం సిద్ధింస్తుందన్నారు. గర్భిణులు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మొహిన్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'నాపై ఆరోపణలు అవాస్తవం'

పాలకుర్తి టౌన్: తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని ఆర్‌ఎంపీ గుగులోత్ రాములు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తీవ్ర రక్తస్రావంతో వచ్చిన మహిళకు ప్రాథమిక చికిత్స అందించానని అన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని తెలిపారు. దుబ్బతండాకు చెందిన మహిళకు తాను అబార్షన్ చేయలేదని కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేశానన్నారు. తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకే పని పని చేస్తున్నానని తెలిపారు.

విరాళం అందిస్తున్న వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి



తరిగొప్పుల : కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



బచ్చన్నపేట: పూజలు చేస్తున్న ఎస్సై సతీష్



ఘనంగా దుర్గామాతకు పూజలు

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రంను పురస్కరించుకుని శుక్రవారం దుర్గామాత సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆరు రోజులు వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేశారు. మహిళలు కుంకుమార్చన చేసి, పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో హోమం నిర్వహించి మహా అన్నదానం చేపట్టారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో మండప నిర్వహణ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జఫర్‌గఢ్ : దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చిల్పూరు : కుంకుమార్చనలో మహిళలు



దేవరుప్పల: కామారెడ్డిగూడెంలో..



జనగామ : 10వ వార్డులో పూజలు



స్టేషన్‌ఘన్‌పూర్: : శివునిపల్లిలో

కడియం గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి

చిల్పూరు/లింగాలఘణపురం/స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్ : త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కడియం గెలిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని క్లస్టర్–3 ఇన్‌చార్జ్ జనగాం యాదగిరి అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలలో శుక్రవారం బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న నియోజకవర్గం కేంద్రంలో సీఎం కేసీఆర్ ఎన్నికల సభలో పాల్గొంటారన్నారు. ప్రతీ ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. లింగాలఘణపురం మండలంలోని కొత్తపల్లిలో శుక్రవారం పలు పార్టీలకు చెందిన యువకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన మా నాన్న, బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని ప్రజలు మరోసారి ఆశీర్వదించి



స్టేషన్‌ఘన్‌పూర్ : మాట్లాడుతున్న కడియం కావ్య

గెలిపించాలని కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో శుక్రవారం నియోజకవర్గ స్థాయి పాస్టర్లు, ఫాదర్ల ఐక్య ప్రార్థన సదస్సును నిర్వహించారు. అనంతరం పాస్టర్ బాలస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశాల్లో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'పల్లా'ను కలిసిన మాజీ సర్పంచ్‌లు



బచ్చన్నపేట : ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని జనగామలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని మాజీ సర్పంచ్‌లు కలిసి పూల బొకేలను అందించారు. రాజేశ్వర్‌రెడ్డి మన ప్రాంతవాసుడని ఈ ప్రాంతం కష్టాలు, ఇబ్బందులు కూడా తెలుసని ఆయనను అధిక మెజార్టీతో గెలిపించి సీఎంకు కానుకగా అందించాలని కోరారు. కలిసిన వారిలో మాజీ సర్పంచ్‌లు పిన్నింటి బాపురెడ్డి, బొడ్డు కిష్టయ్య, గొల్లపల్లి ఆంజనేయులుగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు కంసాని మహేందర్‌రెడ్డి, కొప్పురపు శ్రీనివాస్‌రెడ్డి, బైరి బాలమల్లు ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దశమంతరెడ్డి

జనగామ: బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి జన్మదినం పురస్కరించుకుని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్, అనాథ ఆశ్రమంలో శుక్రవారం మహా అన్నదానం నిర్వహించారు. మొదటగా గిర్నిగడ్డ అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను జరిపారు. డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం కార్తీక్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మద్దోజు రవితేజ, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ప్రజ్ఞాపూర్ ఆంజనేయులు, దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు తోకల హరీష్, గిరిజన మోర్చ జిల్లా నాయకులు గుగులోతు మధు దశమంతరెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వర్ధన్ ఆశ్రమంలో..

హైదరాబాద్ బర్కత్‌పురకు చెందిన అనుముల ప్రవల్లిక పుట్టిన రోజు వేడుకలు పురస్కరించుకుని స్థానిక వర్ధన్ ఆనాథ ఆశ్రమంలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు.

సీఐని కలిసిన దళిత సంఘాల నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక నూతన సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సట్ల రాజును దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు కలకోల యాదగిరి ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. సీఐని కలిసిన వారిలో మాతంగి దేవయ్య, చింత భాస్కర్, తాటికొండ కుమార్, రాంచంద్రం తదితరులు ఉన్నారు.

'ఎర్రబెల్లి'కి రజకుల సంపూర్ణ మద్దతు

దేవరుప్పుల : కులవృత్తి పరిరక్షణ కోసం ఉచిత కరెంటు ఇచ్చి ఆదుకున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి దక్షిణగా త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు పలుకుతామని కామారెడ్డిగూడెం రజక సంఘం ప్రకటించింది. శుక్రవారం స్థానిక తిరుమల గార్డెన్‌లో మంత్రి ఎర్రబెల్లి ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ ముఖ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రజకులతోపాటు పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు బీఆర్‌ఎస్‌లో చేరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల సమన్వయకర్తలు పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేషమ్, నర్సింహారెడ్డి, కోతి పద్మ, సోమనర్సయ్య, హస్మంతు, వీరారెడ్డి వృకోదర్‌రెడ్డి, రామ్‌సింగ్, జలందర్ రెడ్డి , రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎర్రబెల్లికి మద్దతు తెలుపుతున్న కామారెడ్డిగూడెం రజకులు

అణగారిన వర్గాల సంక్షేమమే డీఎస్‌పీ ధ్యేయం



జనగామ రూరల్: భారత రాజ్యాంగ విలువలతో కూడిన రాజకీయం చేయడానికి బీసీ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయడమే ధర్మసమాజ్ పార్టీ ధ్యేయం అని ధర్మ సమాజ్ జనగామ నియోజక వర్గ అభ్యర్థి గొల్లపల్లి చిరంజీవి అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకిర్యాలలో చాకలి ఐలమ్మ విగ్రహంకు పూల మాలవేసి నివాళ్లు అర్పించి ఇంటింటికి ప్రచారం ప్రారంభించారు.

రూ.19వేల విలువైన మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యంతో సీఐ సట్ల రాజు

స్టేషన్‌ఘన్‌పూర్: నిబంధనలకు విరుద్ధంగా మండలంలోని తాటికొండలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న ఐలోని శ్రావణ్‌కుమార్ వద్ద స్థానిక పోలీసులు శుక్రవారం రూ.19,030 విలువైన మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. సీఐ సట్ల రాజు మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్‌షాపు ద్వారా శ్రావణ్‌కుమార్ మద్యం అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. మద్యాన్ని స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేశామన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని, గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పాములతో బెంబేలెత్తుతున్న ప్రజలు



వార్డులో చంపిన పామును చూపిస్తున్న వార్డు సభ్యులు

జనగామ రూరల్: మండలంలోని ఎల్లంల గ్రామంలోని 10 వార్డులో వరుసగా స్తున్న పాములతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలు బయటికి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. 10 రోజుల్లో ఆరు పాములను చంపామని వార్డు సభ్యులు బక్క వివేక్ వార్డు సభ్యులు వాపోతున్నారు. ఇండ్ల మధ్య ఖాళీ స్థలం ఉండడంతో పిచ్చి మొక్కలు పెరగడంతో పాములు ఇండ్లలోకి వస్తున్నాయని తెలిపారు. సర్పంచ్, కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదని తక్షణం చెట్లు తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



పాలకుర్తి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రఘునాథపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద..

పాలకుర్తి: మండల కేంద్రంలో శుక్రవారం కొండిన సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడో రోజు బతుకమ్మ ఉత్సవాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉత్సవాల సందర్భంగా పేర్చిన బతుకమ్మను ఊరేగింపుగా తరలించారు. మహిళలు, పురుషులు అంతా బతుకమ్మ పండుగ కోసం తరలివచ్చారు

పీహెచ్‌సీ వద్ద బతుకమ్మ ఉత్సవాలు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద మహిళా ఉద్యోగులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆడి పాడారు. ఉత్సాహంగా బతుకమ్మ ఆడి సంబురాల్లో తేలియాడారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కమలహాసన్, డాక్టర్ రవితేజ, బికునాయక్, ఝాన్సి, సులోచన, విష్ణువర్ధన్‌రెడ్డి, పాండారి తదతరులు పాల్గొన్నారు.

సీపీఎం బలోపేతానికి పాటుపడాలి

జఫర్‌గఢ్ : సీపీఎం బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు కోరారు. మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ సమావేశం కాట సుధాకర్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ప్రజా సమస్య ల పరిష్కారం కోసం అనునిత్యం ఉద్యమాలు నిర్వహిస్తున్నది సీపీఎం అన్నారు. రైతు, కార్మిక, ఉద్యోగ, మహిళలు, కూలీలు, విద్యార్థులు, యువజనులు దళితులు, గిరిజనులు. వృత్తిదారుల హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య, ఎండీ షబానా, నాయకులు గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, యాతం సమ్మయ్య, నక్క యాకయ్య, సాకి నర్సింగం, ఎర్ర రవి, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాపర్తి రాజు

బీ ఫామ్‌తో స్వామివార్లకు పూజలు



పాలకుర్తిటౌన్ : శ్రీసోమేశ్వర స్వామి సన్నిధిలో బీ ఫామ్‌తో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉషా

పాలకుర్తి టౌన్: బీఆర్‌ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ తీసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బీఫామ్‌తో శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో, పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో బీఫామ్‌తో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి. స్వామి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు పొందారు.

దేవరుప్పుల : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పక్షాన ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కేసీఆర్ ఇచ్చిన బీఫామ్‌కు ఆయన సతీమణి ఉషాదయాకర్‌రావు శుక్రవారం కడవెండి తిరుకుటుంబం చర్చిలో మత గురువుల పర్యవేక్షణలో ప్రభువా దీవెనలు అందుకున్నారు. ఫాదర్ జయరాజ్ గుడి పెద్దమనుషులు పోతిరెడ్డి జార్జిరెడ్డి, తుమ్మ ప్రతాప్‌రెడ్డి, రాజారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి, వైస్ ఎంపీపి విజయ్, సర్పంచ్ పోతిరెడ్డి బెత్లీనాలీనారెడ్డి, ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయాకర్, రవి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

గూడూరులో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థి సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పాలకుర్తి: మండలంలోని గూడూరులోని ఉన్నత పాఠశాలలో 2001–02 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం శుక్రవారం నిర్వహించుకున్నారు. సుమారు 70 మంది విద్యార్థినీ, విద్యార్థులు తమ సహచర విద్యార్థులతో కలిసి ఒకే చోట కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ ఆర్థికసహకారం అందిస్తామని తీర్మానించారు. కార్యక్రమంలో రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, దుస్స నరేష్, లొంక రజక్, పొన్న రవి, లొంక సంపత్, ఎల్. నరేష్, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రూ.600 అందించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు రోజుకు రూ.600 అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళపల్లి జనార్దన్ డిమాండ్ చేశారు. బీహార్ రాష్ట్రం పాట్నాలో నవంబర్ 2 నుంచి 5 వరకు నిర్వహించనున్న జాతీయ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ డివిజన్ కేంద్రంలో శుక్రవారం సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సముద్రాల రాజు, తోట రమేష్, బూర్ల యాదగిరి, పొన్న సాయిలు, గుంటి గట్టయ్య, మాంకాల నాగరాజు, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు